
# టీజీఈజేఏసీ చైర్మన్ లచ్చిరెడ్డి సుడిగాలి పర్యటన



**కెరటం న్యూస్, ఖమ్మం బ్యూరో**



పాత పెన్షన్ విధానం సాధనే లక్ష్యంగా టీజీసీపీఎస్ఈయూ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వివిధ జిల్లాల్లో జరుగుతున్న ముఖాముఖి యాత్రలో భాగంగా టీజిఈజెఏసి చైర్మన్ వి.లచ్చిరెడ్డి గురువారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, ఖమ్మం జిల్లాలలో పర్యటించారు. లచ్చిరెడ్డితో పాటు టీజీటీఏ భద్రాద్రి జిల్లా అధ్యక్షులు కోట రవికుమార్ తదితర టీజీఈజేఏసీ అనుబంధ ఉద్యోగ సంఘాల ప్రతినిధులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. టీజీఈ జేఏసీ చైర్మన్ వి.లచ్చిరెడ్డి తొలుత భద్రాద్రి జిల్లాలో తన పర్యటన ప్రారంభించారు. భద్రాచలం రామాలయంలో ఈఓ రమాదేవి లచ్చిరెడ్డికి శ్రీసీతారాముల ఆలయానికి ఘనంగా స్వాగతం పలికి, ఆలయ మర్యాదలతో వేద పండితుల చేత ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భద్రాచలంలోని శ్రీ సీతారాముల వారి దర్శనంతో టీజీఈజేఏసీ చైర్మన్ లచ్చిరెడ్డి గారి పర్యటన ప్రారంభమైంది. శ్రీసీతారాముల వారి ప్రత్యేక దర్శనం అనంతరం భద్రాద్రి పిఓఐటీడిఏ కార్యాలయం, సబ్ కలెక్టర్ కార్యాలయం, కలెక్టర్ కార్యాలయం, ఎస్‌డిసి ట్రైబల్ వెల్ఫేర్ కార్యాలయం, ఎస్‌డిసి కార్యాలయం, పాల్వంచ ఐడిఓసి భద్రాద్రి, ఆర్‌డిఓ కార్యాలయం, ఇల్లందు తహసీల్దార్ కార్యాలయం, ప్రభుత్వ పాఠశాలలు, ఇతర ప్రభుత్వ శాఖల్లోని సీపీఎస్ ఉద్యోగులతో పలు దఫాలుగా సమావేశం నిర్వహించిన లచ్చిరెడ్డి వారందరికీ గోడపత్రికలు అందించి సెప్టెంబర్1న హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగే సీపీఎస్ ఆత్మగౌరవ సభకు తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వివిధ ప్రభుత్వ శాఖ కార్యాలయాల ఉద్యోగులతో నేరుగా కలిసి వారితో మాట్లాడారు. అనంతరం ఖమ్మం ఐడిఓసిలో ఖమ్మం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టితో ప్రత్యేకంగా ఉద్యోగులతో కలిసి కాసేపు సమావేశమయ్యారు. అనంతరం సీపీఎస్ ఉద్యోగులకు అండగాల నిలవాలని కలెక్టర్‌ను కోరారు. అందుకు ఆయన తన సంపూర్ణ మద్దతు ఉంటుందని తెలిపారు. ఈ సందర్భంగా భారీ సంఖ్యలో విచ్చేసిన సీపీఎస్ ఉద్యోగులతో లచ్చిరెడ్డి మాట్లాడి వారందరికీ భరోసా ఇచ్చారు. ప్రభుత్వం ఉద్యోగులకు అండగా ఉంటుందని ఆందోళన చెందవద్దని భుజం తట్టారు. ఈ సందర్భంగా టీజీఈజేఏసీ చైర్మన్ వి.లచ్చిరెడ్డి మాట్లాడుతూ.... సి.పి.ఎస్ విధానాన్ని రద్దుచేసి 1980 రివైజ్డ్ పెన్షన్ రూల్స్ ప్రకారం పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరిం చాలని కోరుతూ తెలంగాణ సి.పి.ఎస్ ఉద్యోగుల సంఘం (టీజీసీపీఎస్ఈయూ) ఆధ్వర్యంలో సెప్టెంబర్ 1న సుందరయ్య విజ్ఞాన కేంద్రం హైదరాబాద్ లో నిర్వహిస్తున్న సి.పి.ఎస్ ఉద్యోగుల ఆత్మ గౌరవసభకు అధిక సంఖ్యలో ఉద్యోగులు పాల్గొని విజయవంతం చేయాలని తెలంగాణ ఉద్యోగుల జేఏసీ చైర్మన్ వి.లచ్చిరెడ్డి సీపీఎస్ ఉద్యోగులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టీజీసీపీఎస్ఈయూ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు లింగమొళ్ళ దర్శన్ గౌడ్, నాగవెల్లి ఉపెందర్, జీపీఓల సంఘం రాష్ట్ర అధ్యక్షులు గరికె ఉపెందర్ రావు, టీజీటీఏ భద్రాద్రి జిల్లా అధ్యక్షులు రవికుమార్, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు శిరందాసు రామదాసు, టీజీసీపీఎస్ఈయూ నల్గొండ జిల్లా అధ్యక్షులు కొరివి కృష్ణ అధిక సంఖ్యలో ఉద్యోగ, ఉపాధ్యాయులు, టీజీటీఏ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు, జూలూరుపాడు తహసీల్దారు తూమాటి శ్రీనివాసరావు, టీజీఆర్ఎస్ఏ ఖమ్మం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు అభిరామ్, మురళి, జీపీఓల సంఘం ఖమ్మం జిల్లా బాధ్యులు బంకా కృష్ణయ్య, ధరావత్ భాస్కర్, టీఎంఎం కిషోర్, బాల మురళి, శాంతారావు, ముత్తయ్య, వాంకుడోత్ వెంకన్న, ఐడీఓసీ ఉద్యోగి రవితేజ, భద్రాద్రి జిల్లాకు చెందిన తహసీల్దార్ భరణిబాబు, చంద్రుగొండ తహసీల్దార్, ఖమ్మం, భద్రాద్రి జిల్లాలకు చెందిన వివిధ ప్రభుత్వ రంగ సంస్థల సీపీఎస్ ఉద్యోగులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

